@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || బుధవారం 14, ఫిబ్రవరి 2024 || పేజీలు: 04



## కేసీఆర్ దోపిడీకి
# కాళేశ్వరం బలి

### కట్టిన మూడేళ్లలోనే బ్యారేజీ కొట్టుకుపోయే దుస్థితి

- నాలుగైదు పిల్లర్లు కుంగితే ఏంటని చులకన చేస్తారా?
- ప్రజల దృష్టి మళ్లించేందుకే నల్లగొండ సభ
- నల్లగొండకు పోయినోడు అసెంబ్లీకి రాలేడా?
- కాళేశ్వరంపై జ్యుడీషియల్ ఎంక్వైరీ చేయిస్తాం
- ఎల్అండ్టీపై రెవెన్యూ రికవరీ యాక్టు అవసరమైతే తప్పకుండా ప్రయోగిస్తాం
- మేడిగడ్డ సందర్శనలో రేవంత్ వ్యాఖ్యలు
- నీటిపారుదల శాఖపై నేడు శ్వేతపత్రం

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి 13:**
కాళేశ్వరం ప్రాజెక్టులో చేసిన దోపిడీ బయట పడుతుందనే భయంతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన పార్టీ ఎమ్మెల్యేలు బ్యారేజీ దగ్గరకు రాకుండా నల్లగొండలో సభ పెట్టుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మిగతా 2లో..



# దద్దమ్మల పాలన

- పాలిచ్చే బర్రెను కాదని.. దున్నపోతును తెచ్చుకున్నారు
- రైతుబంధు అడిగితే రైతులను చెప్పుతో కొట్టమంటారా?
- అసెంబ్లీ సమావేశాలు ముగిశాక మేమూ మేడిగడ్డకు వెళతాం
- వందల పిల్లర్లలో ఒకటి రెండు దెబ్బతింటే రిపేర్ చేయాలి
- నాగార్జునసాగర్ కుంగలేదా? మూసీ మూసుకుపోలేదా?
- అధికారం ఎవరికీ శాశ్వతం కాదు.. రెట్టింపు వేగంతో వస్తాం
- ఇది రాజకీయాల కోసం కాదు.. బతుకు కోసం పెట్టిన సభ
- నల్లగొండ సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర ఆగ్రహం

**నేటి ఫోకస్ న్యూస్, నల్లగొండ, ఫిబ్రవరి 13:**
**రాష్ట్రాన్ని దద్దమ్మలు,** చేతకానివాళ్లు పాలిస్తున్నారని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోపించారు. తాను పదవి నుంచి తప్పుకోగానే రాష్ట్రంలో కరెంటు కోతలు మొదలయ్యాయన్నారు. ప్రజల కోసం తాను ఎక్కడెక్కడి నుంచో కరెంటు తెచ్చి ఇచ్చానని, కానీ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అసెంబ్లీని కూడా జనరేటర్ పెట్టి నడిపించుకుంటున్నారని విమర్శించారు. ప్రజలు ఏ భ్రమలకో లోనై.. పాలిచ్చే బర్రెను కాదని దున్నపోతును తెచ్చుకున్నారని వ్యాఖ్యానించారు. అయినా తమకు అప్పజెప్పిన ప్రతిపక్ష బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తామని, తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. మళ్లీ రెట్టింపు వేగంతో అధికారంలోకి వస్తామని ప్రకటించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సభకు కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఈ సభ రాజకీయాల కోసం పెట్టిన సభ కాదు. పిడికెడు మంది కోసమో, మిగతా 2లో..

## రైతు రుణమాఫీపై
# అధ్యయనం

- రైతుల అప్పుల వివరాలు సేకరిస్తున్న అధికారులు
- డేటా రాగానే రుణమాఫీ అమలుచేస్తాం..
- ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తాం
- ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి కీలక ప్రకటన




**హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి13:**
రైతు రుణమాఫీపై ధరణి కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నేత కోదండరెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల అప్పుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారని తెలిపారు. డేటా రాగానే రుణమాఫీ చేస్తామని స్పష్టంచేశారు. ధాన్యానికి మద్దతు ధర ఇస్తామని చెప్పారు. అలాగే బోనస్ మిగతా 2లో..



## కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజే కాదు

- ఒక బ్యారేజీ పిల్లర్లు కుంగితే ఇష్యూ చేస్తున్నారు
- శాసనసభలో సభా సంప్రదాయాలను ఉల్లంఘిస్తున్నారు
- ప్రధాన ప్రతిపక్షానికి మైక్ ఇవ్వకపోవడం అప్రజాస్వామికం

2

## జేఈఈ మెయిన్స్‌లో
# తెలుగు తేజాలు

- 100 స్కోరు సాధించిన 23 మందిలో
- ఏడుగురు తెలంగాణ విద్యార్థులే
- రిషి శేఖర్ శుక్లాకు రెండో ర్యాంకు
- టాప్ స్కోరర్లలో ఏపీ నుంచి ముగ్గురు
- బీసీ గురుకుల విద్యార్థుల హవా..
- 248 మందిలో 98 మంది ఉత్తీర్ణత



**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, ఫిబ్రవరి 13:**
జేఈఈ మెయిన్స్-2024లో తెలంగాణ విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. మంగళవారం ప్రకటించిన మొదటి విడత జేఈఈ పరీక్ష ఫలితాల్లో జాతీయస్థాయిలో రెండో ర్యాంకుతోపాటు 100 శాతం స్కోరులో అత్యధిక ర్యాంకులు మన రాష్ట్రానికే దక్కాయి. గత నెలాఖరులో దేశంలోని అన్ని ప్రధాన నగరాలతో పాటు ఇతర దేశాలకు చెందిన 21 నగరాల్లో నిర్వహించిన ఈ పరీక్షకు 11.70 లక్షల మంది హాజరయ్యారు. ఇంగ్లిష్, హిందీ, తెలుగు తదితర 13 భాషల్లో పరీక్ష నిర్వహించారు. తాజాగా ప్రకటించిన ఫలితాల్లో 23 మంది 100 శాతం స్కోరు (100 పర్సంటైల్) సాధించారు. వీరిలో తెలంగాణ నుంచి అత్యధికంగా ఏడుగురు ఉండగా, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్రల నుంచి మిగతా 2లో..



## చేతబడి నెపంతో తల్లీకొడుకుల
# దారుణ హత్య

- పట్టపగలే నడిరోడ్డుపై ఇనుపరాడ్డుతో కొట్టిచంపిన బంధువు
- మహబూబాబాద్ జిల్లాలో దారుణం


**నేటి ఫోకస్ న్యూస్, గూడూరు-ఫిబ్రవరి13:**
మంత్రాలతో చేతబడులు చేస్తున్నారనే నెపంతో పట్టపగలే తల్లీకొడుకులను స్వయానా వారి బంధువే దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. వివరాలిలా.. గూడూరు మండలం బొల్లెపల్లికి చెందిన ఆలకుంట సమ్మక్క (55), కొమురయ్య దంపతులకు మిగతా 2లో..



## రైతుల ఛలో ఢిల్లీ
# ఉద్రిక్తం

- డ్రోన్లతో బాష్పవాయువు ప్రయోగించిన పోలీసులు
- రణరంగంలా పంజాబ్, హరియాణా సరిహద్దులు
- ఎక్కడికక్కడ నిర్బంధాలు.. పోలీసులపైకి రాళ్లు రువ్విన రైతులు
- పోలీసుల రబ్బరు బుల్లెట్ తగిలి రైతుకంటికి గాయం
- భారీ ట్రాఫిక్ జామ్‌లతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:**
రైతన్నల 'చలో ఢిల్లీ' కార్యక్రమం ఉధృతంగా సాగుతోంది. రైతే రాజు అనే పాలకులే.. రాజధానికి చేరకుండా రైతులకు అడుగడుగునా సృష్టించిన అడ్డంకులను ఎదుర్కొంటూ, బాష్పవాయు ప్రయోగాలను, పోలీసు బలప్రయోగాలను, నిర్బంధకాండను ఛేదించుకుంటూ ముందుకు సాగుతోంది. అన్ని పంటలకు మిగతా 2లో..



# రైతుల 'చలో ఢిల్లీ' ఉద్రిక్తం

(మొదటి పేజీ తరువాయి..)

కనీస మద్దతు ధర హామీ చట్టం, రుణమాఫీ, రైతులకు ఫించన్లు తదితర డిమాండ్ల అమలు కోసం సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా 'చలో ఢిల్లీ' నిరసనకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. సోమవారం అర్ధరాత్రి కేంద్రమంత్రులతో రైతు నేతల చర్చలు విఫలం కావడంతో మంగళవారం ఉదయం 10 గంటలకు.. 200 రైతు సంఘాల అధ్వర్యంలో పంజాబ్, హరియాణా, ఉత్తరప్రదేశ్ నుంచి లక్ష మందికి పైగా రైతులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆరు నెలలకు సరిపడా ఆహారం, ఇతర నిత్యావసరాలను తీసుకుని వందలాది ట్రాక్టర్ ట్రాలీల్లో, ఇతర వాహనాల్లో బయల్దేరారు. అయితే హరియాణాలో బీజేపీ సర్కారు ఉండడంతో.. రైతులు రాజధానికి చేరకుండా అడ్డుకునేందుకు పలు ప్రాంతాల్లో అడ్డంకులు సృష్టించింది. 15 జిల్లాల్లో 144 సెక్షన్ విధించింది. 64 కంపెనీల పారామిలటరీ బలగాలను.. రాష్ట్ర పోలీసు శాఖకు చెందిన 50 కంపెనీల బలగాలను రంగంలోకి దించింది. పంజాబ్‌తో సరిహద్దులున్న అంబాలా, జింద్, ఫతేహాబాద్, కురుక్షేత్ర, సిర్సా ప్రాంతాల్లో వారు ముళ్లకంచెలు, కాంక్రీట్ బారియర్లు పెట్టారు. అల్లర్లను నియంత్రించే వాహనాలను, జలఫిరంగులను మోహరించారు. వాటిని ఛేదించుకుని ముందుకు వెళ్లే ప్రయత్నం చేసిన రైతులపై బాష్పవాయు ప్రయోగం చేశారు. ముఖ్యంగా.. పంజాబ్, హరియాణా సరిహద్దు శంభు వద్ద పదివేలకు పైగా రైతులు చేరుకుని నిరసన తెలుపుతూ.. పోలీసులపైకి రాళ్లు విసరడం, వంతెనపై ఉన్న బారికేడ్లను కిందికి విసరడంతో పోలీసులు వారిపై డ్రోన్ల ద్వారా టియర్ గ్యాస్ ప్రయోగించారు. వాటర్ క్యానన్లను ప్రయోగించి రైతులను నిరోధించారు. ఇరువర్గాల మధ్య కొన్ని గంటలపాటు ఈ ఘర్షణ కొనసాగింది. పోలీసులు ప్రయోగించిన ఓ రబ్బర్ బుల్లెట్ తగిలి సత్వీర్ అనే రైతు కంటికి తీవ్రగాయమైంది. గాయం కారణంగా కిందపడ్డ సత్వీర్ పైకి లేచేలోపే పోలీసులు అతడున్న చోటుకు టియర్ గ్యాస్ షెల్ విసిరారు. ఇంతలో అక్కడున్న రైతులు అతణ్ని చేతులపై ఎత్తుకుని ఆస్పత్రికి తరలించే యత్నం చేశారు. కొన్నిచోట్ల రైతులు రహదారులపై అమర్చిన కాంక్రీట్ బారికేడ్లను దాటుకుని ముందుకెళ్లేందుకు తమ ట్రాక్టర్లను పక్కనే ఉన్న పొలాల్లోకి దించి.. ఆ అడ్డంకులను దాటాక మళ్లీ రోడ్లపైకి తెచ్చారు. ఢిల్లీకి వేల సంఖ్యలో వాహనాల్లో బయల్దేరిన రైతులు కొన్ని ఎక్స్‌కవేటర్లను కూడా తీసుకొచ్చారు. దారి మధ్యలో బారికేడ్లను తొలగించేందుకు వాటిని వినియోగించారు. చాలాచోట్ల పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించినప్పుడు అవి తమ వద్ద పడగానే.. రైతులు వాటిపై జనపనార సంచులు కప్పేసి పొగ వ్యాపించకుండా ఉండేందుకు ప్రయత్నించారు. కాగా.. ఖట్టర్ సర్కారు హరియాణాను కశ్మీర్ లోయలా మార్చేసిందని కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ నేత శర్వణ్ సింగ్ పంధర్ మండిపడ్డారు.

**ఢిల్లీ చుట్టూ బారికేడ్ల కోట..**

రైతులు ఢిల్లీలోకి అడుగుపెట్టకుండా పోలీసులు ముళ్లకంచెలు, కాంక్రీట్ శ్లాబ్‌లతో రోడ్లపై కోట కట్టారంటే అతిశయోక్తి కాదు. హరియాణా, పంజాబ్, యూపీ రాష్ట్రాలతో ఢిల్లీకి ఉన్న సరిహద్దుల వద్ద సిమెంటు దిమ్మలు, ముళ్ల కంచెలు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. గతంలో రైతు ఉద్యమాలకు ప్రధాన నిరసన స్థలాలుగా ఉన్న సింఘూ, టిక్రీ సహా ఇతర పాయింట్ల వద్ద పోలీసులను భారీగా మోహరించారు. నిరసనల నేపథ్యంలో నగరంలో పోలీసులు ఆంక్షలతో వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఎర్రకోట ప్రాంగణాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నామని.. సందర్శకులను అనుమతించట్లేదని పురావస్తు శాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. మరోవైపు.. 'చలో ఢిల్లీ' పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నిస్తున్న రైతులపై సుమోటోగా చర్యలు తీసుకోవాలని కోరుతూ 'సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్'.. సీజేఐ జస్టిస్ చంద్రచూడ్‌కు విజ్ఞప్తి చేసింది. ఢిల్లీలో ఆంక్షలున్న నేపథ్యంలో లాయర్లు కేసు విచారణకు హాజరు కాలేకపోతే, ఆయా కేసుల్లో ప్రతికూల తీర్పులు ఇవ్వకుండా కోర్టులను ఆదేశించాలని కోరింది. లాయర్లు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయి ఆలస్యమైతే తాము సర్దుకుపోతామని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది.

# కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజే కాదు

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి13:

శాసనసభలో సభా సంప్రదాయాలను ఉల్లంఘించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావుఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారపక్షం మాట్లాడిన తర్వాత ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకపోవడం సభా సంప్రదాయాలకు విరుద్ధమని చెప్పారు. మేడిగడ్డ పర్యటన ద్వారా తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్ రావు మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల లబ్ధిపొందిన ప్రజలను అడగాలని ప్రభుత్వానికి సూచించారు. పార్లమెంటు ఎన్నికల్లో లబ్దిపొందేందుకు కాళేశ్వరాన్ని వాడుకుంటున్నారని చెప్పారు. అయినా కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డనే కాదని.. అది 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్‌లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టీఎంసీల ఉపయోగం కలగలిసిన సమూహమే కాళేశ్వరం ప్రాజెక్టు అని చెప్పారు. ఒక్క బ్యారేజీలో ఒకటి రెండు కుంగిపోతే కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేడిగడ్డ సందర్శనలో భాగంగా మీరు వెళ్లే దారిలో రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కుడెల్లి వాగు, పచ్చటి పొలాలు చూడాలన్నారు. కాళేశ్వరం ఫలితాలను గురించి రైతులను అడగాలని సూచించారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రంగనాయకసాగర్‌ను చూసి అద్భుతమని మెచ్చుకున్నారని గుర్చుచేశారు. ప్రాజెక్టును సరిదిద్దే ప్రయత్నం చేయాలని సూచించారు. విచారణ చేసి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. చాప్రాల్ వైల్డ్ లైఫ్ ప్రాంతంలో ప్రాణహిత కట్టాలని చూస్తే అనేక అడ్డంకులు వస్తాయని చెప్పారు. నాడు కేంద్రం, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. ప్రాణహిత చేవెళ్లను ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. తాము నీళు లేని ప్రాంతం నుంచి ప్రాజెక్టును తరలించి పంటలకు నీళ్లు అందించామన్నారు. మూడు కోట్ల మెట్రిక్ టన్నుల పంట పండిందంటే ఆ జలాల వల్లే జరిగిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలో పంజాగుట్ట ఫ్లై ఓవర్ కూలి 20 మంది చనిపోయారని, దేవాదుల పైపులు పేలి నీళ్లు ఆకాశమంత ఎగిరాయన్నారు. అలాంటి ఘటనలు జరగడం బాధాకరమని చెప్పారు. కానీ తాము ముందుకు వెళ్లాం కదా అని తెలిపారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించొద్దని తాము నిద్ర లేపితే లేచారని, ఈ రోజు బీఆర్ఎస్ సభ ఉందని మీరు డైవర్ట్ చేయడం కోసం పోటీ కార్యక్రమం పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నీతిని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ సభలో వెల్లడించిన ప్రతి అంశాన్ని తూర్పారబట్టారు. ఆధారాలతోసహా కాంగ్రెస్ వాదన అబద్ధమని నిరూపించారు. దీంతో ఏం చేయాలో తెలియక కాంగ్రెస్ మంత్రులు, నేతలు హరీశ్‌రావుపై ముప్పేటదాడికి దిగారు. ఒకరి తర్వాత ఒకరు లేస్తూ హరీశ్‌రావును అడ్డుకొనేందుకు తీవ్రంగా యత్నించారు. అంశాన్ని పక్కదోవ పట్టించేందుకు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. హరీశ్‌రావు మాట్లాడుతుండగానే మంత్రి ఉత్తమ్‌కుమార్ పదే పదే లేస్తూ అడ్డుతగిలారు. అనంతరం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు పదే పదే లేస్తూ చర్చకు ఆటంకం కలిగించారు. మంత్రులే కాదు ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, ఆది శ్రీనివాస్ తదితరులు సైతం తమ స్థానాల నుంచి లేచి హరీశ్‌రావు ప్రసంగానికి అడ్డుతగిలే యత్నం చేశారు. కాంగ్రెస్ మంత్రులు లేవడం.. హరీశ్‌రావు మైక్‌ను స్పీకర్ కట్ చేయడం సభలో చర్చ సందర్భంగా పరిపాటిగా మారిపోయింది.

# దద్దమ్మల పాలన

(మొదటి పేజీ తరువాయి..)

ఒకరిద్దరి కోసమో ఈ సభ జరపడం లేదు. కృష్ణా నీళ్లలో మన హక్కుల కోసం, మన జీవన్మరణ సమస్య కోసం, మన బతుకు కోసం పెట్టిన సభ. కేంద్ర ప్రభుత్వానికి, బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్‌కు, కేంద్ర మంత్రికి ఈ సభ హెచ్చరిక. కృష్ణా నీళ్లలో మన వాటా మనకు దక్కేంతవరకు ఈ జల ఉద్యమం ఆగదు. నాకు కాలు విరిగినా, కుంటి నడకతోనైనా, కట్టె పట్టుకొనైనా ఇంత ఆయాసంతోనైనా ఈ సభకు రావాల్సి వచ్చింది. నేను సాధించిన తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ కూర్చోలేను. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల కోసం పోరాడడానికి బెబ్బులిలా వచ్చాను. నా కట్టె కాలేంతవరకు తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాడుతాను" అని కేసీఆర్ ఉద్ఘాటించారు. ఈ సభతో జల ఉద్యమం ఆగదని, కృష్ణాజలాల్లో తెలంగాణ హక్కులు సాధించేంత వరకు తాము విశ్రమించబోమని కేసీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానిని కలిసి నిలదీయాలని, నీటి హక్కుల కోసం కేంద్రంతో కొట్లాడాలని సూచించారు. ఆరు నెలల్లో నీటిహక్కులు తేల్చాల్సిందిగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. తాను 24 ఏళ్లపాటు పక్షిలా తెలంగాణ అంతా తిరిగి ఇటు కృష్ణా, అటు గోదావరి నీళ్లు లేకుంటే మనకు బతుకే లేదని వివరించానని తెలిపారు. కేఆర్ఎంబీ విషయంలో ఆనాడు కేవలం ఒక్క ఏడాది కోసం సర్దుకోవాలని కేంద్రం చెబితే.. సరేనన్నామని చెప్పారు. తర్వాత కేంద్రంలో మోదీ ప్రభుత్వం వచ్చాక ఎన్నో వందల లేఖలు రాసినా స్పందించలేదని విమర్శించారు. తాము మునిగిందే నీళ్లలోనని, నీళ్లలో తమ వాటా తేల్చాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని తెలిపారు. ట్రైబ్యునల్ కోసం నిలదీశామని, కేంద్రం స్పందించకపోతే సుప్రీంకోర్టుకు వెళ్లామని అన్నారు. ఆ తర్వాత సుప్రీంకోర్టులో కేసును ఉపసంహరించుకుంటే ట్రైబ్యునల్ వేస్తామని కేంద్రం అడిగితే.. వెనక్కి తీసుకున్నామని గుర్తు చేశారు. ట్రైబ్యునల్ కోసం, నీటి వాటాల కోసం ఇటీవల కూడా బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంటులో ఆందోళనలు చేశారని, కేంద్ర మంత్రిని కూడా కలిశారని వివరించారు. అయితే ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాక.. ట్రైబ్యునల్ వేయాలంటూ ఎందుకు అడుగుతున్నారని ఎంపీలను కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ప్రశ్నించారని చెప్పారు.

రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా జలవనరుల కోసం, హక్కుల కోసం కేంద్రంతో కొట్లాడడం మొగోళ్ల పని అని కేసీఆర్ అన్నారు. ప్రజలపై ప్రేమ, మమకారం ఉంటే, ప్రజలకు ఏమైనా చేయాలనే తపన ఉంటే హక్కుల కోసం పోరాడతారని, కానీ.. ఇప్పుడు అధికారంలో ఉన్న వారికి పదవులపైనా, పైరవీలపైనా, డబ్బులపైనే తప్ప.. ప్రజలపై, ప్రజల హక్కులపై మమకారం లేదని విమర్శించారు. "కేంద్రం వద్ద నీటి హక్కులను ఎలా సాధించాలనే విషయంలో మీకు అమాయకత్వమో, అడిగే సంస్కారం లేదో, తెలివి ఉందో, లేదో అర్థంకావడం లేదు. నీటిని ఎలా సాధించాలనే అంశంలో సీనియర్లు పొన్నాలను, కడియంను, నన్ను, హరీశ్‌ను.. ఎవరిని అడిగినా చెప్పేవాళ్లం. తెలివితక్కువగా వ్యవహరించి రాష్ట్ర హక్కులకు భంగం కలిగించారు" అని కేసీఆర్ ధ్వజమెత్తారు. అసెంబ్లీలో చేసిన తీర్మానంలోనూ తెలివితక్కువతనం బయటపడిందని, కేవలం నదీజలాల్లో హక్కుల అంశాన్నే తీర్మానంలో పెట్టారని, విద్యుదుత్పత్తి అంశాన్ని పెట్టలేదని అన్నారు. కృష్ణాజలాల్లో హక్కుల కోసం నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైద్రాబాద్ జిల్లాల ప్రజలు నిరంతరం అప్రమత్తతతో ఉండాలని సూచించారు. హక్కులు సాధించేవరకు పోరాడాలని, కృష్ణానీటి హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందని హామీ ఇచ్చారు. తాము ప్రభుత్వంలో ఉన్నప్పుడు కేంద్రంపైనా, మోదీపైనా పోరాడామని, కరెంటుకు మీటర్లు పెట్టమంటే పెట్టేదిలేదని తేల్చిచెప్పామని అన్నారు. రాష్ట్రపతి పాలన విధిస్తామన్నా వినలేదన్నారు.

కాంగ్రెస్ మంత్రులు సోయి లేకుండా మాట్లాడుతున్నారని కేసీఆర్ మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలోనే బాగుండెనని, ఇప్పుడే బాగాలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసెంబ్లీలో అన్నారని, మరి ఆనాడే బాగుంటే ఇదే జిల్లాకు చెందిన శ్రీకాంతాచారి ఎందుకు అమరత్వం పొందారని, ఇంత పెద్ద ఉద్యమం ఎందుకు జరిగిందని ప్రశ్నించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. రైతుబంధు ఇవ్వలేక చేతులెత్తేశారని, రైతులు అడిగితే ఒక మంత్రి సంస్కారం లే కుండా చెప్పుతో కొట్టాలన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "రైతులను చెప్పుతో కొట్టమంటారా? మీకు ఎన్ని గుండెలు? నిలదీశారు. రైతులకూ చెప్పులుంటాయి. వాళ్లు కొడితే 32 పళ్లు ఊడిపోతాయ్ జాగ్రత్త" అని కేసీఆర్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి, మంత్రులు మేడగడ్డకు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. "ఎల్ఎండీ, ఎంఎండీ నింపి ఐదు లక్షల ఎకరాలను నీరివ్వాల్సి ఉంటే.. ఆ పని చేయకుండా మేడిగడ్డకు పోతాం.. బొందలగడ్డకు పోతామంటున్నారు. అక్కడేమైనా తోకమట్ట ఉందా? అక్కడికి వెళ్లి ఏం చేస్తారు?" అని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు ముగిశాక తాము కూడా అక్కడికే వెళ్లి కాంగ్రెస్ బండారం బయటపెడతామన్నారు. చిత్తశుద్ధి ఉంటే కాఫర్‌డ్యామ్ కట్టి అయినా నీళ్లివ్వవచ్చని చెప్పారు. 250, 300 టీఎంసీల కాళేశ్వరం ప్రాజెక్టు మూడు బ్యారేజీలు, 200 కిలోమీటర్ల టన్నెల్, 1500 కిలోమీటర్ల కాల్వలు, 19 సబ్‌స్టేషన్లు , 20వరకు రిజర్వాయర్లు ఉన్నాయని, ఇంత వ్యవస్థలో రెండు మూడు పిల్లర్లు కుంగాయన్నారు. వాటిని రిపేరు చేసి నీరివ్వాలే తప్ప.. చిల్లర రాజకీయాలు చేయడమేంటని మండిపడ్డారు. గతంలో నాగార్జునసాగర్‌లో కుంగలేదా? కడెం ప్రాజెక్టు గేట్లు కోసుకుపోలేదా? మూసీ ప్రాజెక్టు మూసుకుపోలేదా? అని ప్రశ్నించారు.

నల్లగొండలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభ విజయవంతం కావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. మండుటెండలో సైతం సభకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి రైతాంగం భారీగా తరలివచ్చారు. కాగా, తుంటి ఆపరేషన్ చేయించుకున్న కారణంగా కేసీఆర్ వైద్యుల సూచనల మేరకు కుర్చీలో కూర్చొనే ప్రసంగించారు. సుమారు 40 నిమిషాలపాటు మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక జరిగిన తొలి బహిరంగ సభ కావడంతో కేసీఆర్ ప్రసంగాన్ని ప్రజలు ఆసక్తిగా విన్నారు. కేసీఆర్ ప్రసంగానికి ముందు నిరంజన్‌రెడ్డి, అనంతరం జగదీశ్‌రెడ్డి మాత్రమే మాట్లాడారు.

# కేసీఆర్ దోపిడీకి కాళేశ్వరం బలి

(మొదటి పేజీ తరువాయి..)



కాళేశ్వరం ప్రాజెక్టును చూడడానికి తర్వాత వెళతామని అంటున్నారని, నిజానికి కేసీఆర్ వెళ్లాల్సింది కాళేశ్వరం కాదు కాశీకేనని ఎద్దేవా చేశారు. కాశీకి వెళ్లి సన్యాసం తీసుకొని బిచ్చమెత్తుకోవడం తప్ప ఆయనకేం మిగల్లేదన్నారు. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్టు కింద కనీసం లక్ష ఎకరాల ఆయకట్టుకు నీళ్లివ్వలేదని ఆరోపించారు. ఈ ప్రాజెక్టులో కేసీఆర్ సాగించిన అవినీతిపై న్యాయవిచారణ జరిపిస్తామని చెప్పారు. విచారణ బాధ్యతను సీబీఐకి ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి జ్యుడీషియల్ కమిషన్‌కు సిటింగ్ జడ్జిని ఇప్పించే బాధ్యత తీసుకోవాలని హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పిల్లర్లు కుంగిపోవడం, దాని నిర్మాణ లోపాలను చూపించడానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, పత్రికా విలేకరులను మేడిగడ్డకు బస్సుల్లో తీసుకెళ్లింది. సీఎం రేవంత్, సాగునీటి పారుదల మంత్రి ఉత్తమ్ కూడా వారితో పాటే బస్సుల్లో ప్రయాణించారు. పరిస్థితిని పరిశీలించిన అనంతరం రేవంత్, ఉత్తమ్ విలేఖర్లతో మాట్లాడారు. అంతకుముందు ప్రాజెక్టు అంచనా వ్యయం, ఇప్పటివరకు అయిన వ్యయం, సృష్టించిన ఆయకట్టు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్టు ఈఎన్‌సీ సుధాకర్ వివరించారు. కాళేశ్వరంపై కేసీఆర్ అడుగడుగునా అబద్ధాలే చెప్పారని రేవంత్ ఆరోపించారు.

**నాలుగైదు పిల్లర్లు కుంగితే చులకన చేస్తారా?**

మేడిగడ్డ పిల్లర్లు కుంగడం కాదు.. ప్రాజెక్టు మనుగడే ప్రమాదంలో ఉంది. డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలో మేడిగడ్డతో పాటు అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకు కూడా ముప్పు ఉందని తేల్చింది. విజిలెన్స్ నివేదిక కూడా అదే చెప్పింది. కానీ కేసీఆర్ రూ.94 వేలకోట్లు ఖర్చు చేసిన ప్రాజె క్టులో నాలుగైదు పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారంటూ చులకనగా మాట్లాడుతున్నారు. కుంగినది కాళేశ్వరం ప్రాజెక్టు కాదు.. తెలంగాణ ప్రజల నమ్మకం. ప్రజల సొమ్ము అంటే అంత చులకనా? లక్ష కోట్ల దోపిడీకి కాళేశ్వరం బలైపోయింది.

**నల్లగొండ దూరమా?.. అసెంబ్లీ దూరమా?**

చావు నోట్లో తలకాయ పెట్టానంటూ కేసీఆర్ కోటి ఒకటవసారి అబద్ధం చెప్పారు. ఆ మాట నమ్మి ప్రజలు రెండుసార్లు సీఎంగా అవకాశమిస్తే.. భారీగా దోచుకున్నారు. కేసీఆర్ ప్రజల కోసం ఏనాడూ ఏమీ చేయలేదు. ఓడిపోయి సీఎం కుర్చీ పోయింది కాబట్టే మరోసారి ప్రజలు గుర్తుకొచ్చారు. కేసీఆర్ సత్యహరిశ్చంద్రుడే అయితే శాసనసభకు ఎందుకు రాలేదు? మీరు చేసిన నిర్వాకాన్ని సభలో ఆధారాలతో సహా బయటపెట్టాం. మేడిగడ్డ సందర్శనకు రావాలని మా మంత్రి ఉత్తమ్ మీకు లేఖ రాశారు. తేదీపై అభ్యంతరం ఉంటే.. మీరు చెప్పిన తేదీనే వెళదామని చెప్పాం. కాలు విరిగిందని అసెంబ్లీకి రాని కేసీఆర్.. నల్లగొండ సభకు ఎలా వెళ్లారు? నల్లగొండ దూరమా? అసెంబ్లీ దూరమా? మేడిగడ్డ బ్యారేజీని రూ.1,800 కోట్ల అంచనాతో డిజైన్ చేసి.. తర్వాత రూ.4 వేల కోట్లకు పెంచారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏటా విద్యుత్ బిల్లులే రూ.10,500 కోట్లు వస్తున్నాయి. ప్రాజెక్టు రుణాలు, ఇతర ఖర్చులు కలిపి ఏటా రూ.25వేల కోట్లు అవసరమవుతాయి.

**దృష్టి మళ్లించేందుకే నల్లగొండ సభ**

కుంగిన మేడిగడ్డ బ్యారేజీని ఎవరూ చూడకుండా కేసీఆర్ చాలా ప్రయత్నాలు చేశారు. పోలీసులతో అడ్డుకున్నారు. ఎన్నికల కమిషన్ అనుమతితో రాహుల్‌గాంధీ, నేను, శ్రీధర్‌బాబు బ్యారేజీని పరిశీలించాం. అధికారంలోకి వచ్చిన వెంటనే విచారణకు ఆదేశించాం. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణలో భారీగా లోపాలు ఉన్నాయని విజిలెన్స్ తేల్చింది. మేడిగడ్డను సందర్శించి వాస్తవాలు తెలుసుకుందామని స్పీకర్ అనుమతితో వచ్చాం. కానీ కేసీఆర్ తన బండారం బయటపడుతుందని భావించి.. ప్రజల దృష్టిని మళ్లించేందుకు నల్లగొండలో సభ పెట్టారు.

తీర్మానంలో లోపాలుంటే వచ్చి సవరించాల్సింది

కేఆర్ఎంబీపై సలహా అడిగితే ఇచ్చే వాడిని కదా అని కేసీఆర్ అంటున్నారని రేవంత్ ప్రస్తావించారు. శాసనసభలోనే చర్చ పెట్టి సలహా అడిగామని, ఆదేశాలిచ్చయినా కేసీఆర్‌ను రప్పించాలని స్పీకర్‌ను కోరామని చెప్పారు. కేసీఆర్ వచ్చి సలహాలు, సూచనలు ఇచ్చాకే తీర్మానం చేద్దామని అనుకున్నామని వెల్లడించారు. ప్రభుత్వం పెట్టిన తీర్మానం సరిగా లేదంటే హరీశ్‌రావు ఎందుకు మద్దతు ఇచ్చారని ప్రశ్నించారు. హరీశ్ మాటలకు విలువ లేదు, కేసీఆర్ కొట్టిపారేస్తాడని అప్పుడే సభలో అన్నానని, అనుకున్నట్లే దిక్కుమాలిన, పనికిమాలిన తీర్మానమని నల్లగొండ సభలో కేసీఆర్ అన్నారని ప్రస్తావించారు. తీర్మానంలో లోపాలుంటే కేసీఆరే వచ్చి సవరించాల్సిందని రేవంత్ వ్యాఖ్యానించారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని అంటున్న కేసీఆర్ అదేమాట శాసనసభకు వచ్చి చెప్పాలన్నారు. "మమ్మల్ని వెంటాడతాడట... అల్లాటప్పగా కుర్చీలో కూర్చోలేదు. ప్రజలు ఓట్లేసి ఎన్నుకున్న ప్రభుత్వం మాది. ఉద్యమం ముసుగులో మంది పిల్లలను చంపి కుర్చీ ఎక్కలేదు" అన్నారు. కుంగిపోయిన బ్యారేజీల మీద ఎందుకు మాట్లాడటం లేదన్నారు. కేఆర్ఎంబీ ప్రాజెక్టులపై మీ కార్యదర్శి రాసిన లేఖను బయట పెడితే... దానిపై ఎందుకు స్పందించడం లేదు? ఆమె మీ అనుమతి తీసుకుని రాశారా లేదా? ఆ విషయం ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మీకు లేదా? కేసీఆర్ అవినీతి చిట్టా మొత్తం ప్రజలకు తెలిస్తే ప్రతిపక్ష హోదా కూడా రాదని ఎద్దేవా చేశారు. కుర్చీ పోగానే కేసీఆర్‌కు గుర్తొచ్చేది నీళ్లు, నల్లగొండ ఫ్లోరైడ్ బాధితులని చెప్పారు.

**నిపుణుల అభిప్రాయాల మేరకు చర్యలు**

కాళేశ్వరం విషయంలో సాంకేతిక నిపుణుల అభిప్రాయం మేరకు చర్యలు ఉంటాయని రేవంత్ చెప్పారు. ఒకటి రెండు పిల్లరు కూలితే ఏమవుతుందని కేసీఆర్ అంటున్నాడని, కేసీఆర్‌కు ఒక కాలు విరిగితే... ఆస్పత్రికి ఎందుకు వెళ్లాడని ప్రశ్నించారు. అసలు ప్రాజెక్టులో ఎల్ అండ్ ఉందా? ఇంకెవరైనా ఉన్నారా? తేలాల్సి ఉందన్నారు. మరమ్మతులకు ఎల్ అండ్ టీ ముందుకు రాకపోతే రెవెన్యూ రికవరీ యాక్టును అమలు చేసి, ప్రజాధనాన్ని రికవరీ చేస్తామన్నారు. కేసును సీబీఐకి ఇవ్వాలనడం కిషన్‌రెడ్డి అతి తెలివితేటకు నిదర్శనమని, సీబీఐకి ఇస్తే కళ్లెం తమ చేతిలోకి వస్తుందని, కేసీఆర్ నుంచి గిల్లుకోవచ్చని ఆయన ఆలోచిస్తున్నారని ఆరోపించారు. కిషన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో లేఖ రాయించి, సిట్టింగ్ జడ్జిని ఇప్పించే ప్రయత్నం చేయాలన్నారు. పదేళ్లలో గత ప్రభుత్వంపై సీబీఐ, ఈడీ, ఆదాయపన్ను శాఖలతో ఎందుకు విచారణ చేపట్టలేదన్నారు. కిషన్‌రెడ్డి వరంగల్‌లోనే ఉండి తానెందుకు రాలేదు? ఎమ్మెల్యేలను ఎందుకు పంపలేదు? ప్రధాని నరేంద్ర మోదీ వద్దకు మేము వెళ్లడం లేదా? అని ప్రశ్నించారు.

# రైతు రుణమాఫీపై అధ్యయనం

(మొదటి పేజీ తరువాయి..)

కింద రూ.500 చెల్లిస్తామన్నారు. వరికి మద్దతు ధర ప్రస్తుతం రూ. 2060 రూపాయలుగా ఉంది. తాము రూ. 2600 చెల్లిస్తామని కోదండరెడ్డి హామీ ఇచ్చారు. కాగా తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు వేగంగా చర్యలు తీసుకుంటోంది. 6 గ్యారంటీల్లో ఇప్పటికే రెండు అమల్లోకి తీసుకొచ్చింది. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. అలాగే ఆరోగ్యశ్రీ పథకం పరిధిని రూ. 10 లక్షలకు పెంచింది. ఇప్పుడు ఎంతో కీలకమైన రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేసేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రకటించింది. ఈ స్కీమ్ ద్వారా ఎకరాకు రూ. 15 వేలు ఆర్థికసాయం అందిస్తామని తెలిపింది. రైతు కూలీలను ఆదుకుంటామని భరోసా ఇచ్చింది. వారికి ఏటా రూ. 12 వేలు ఇస్తామని భరోసా కల్పించింది. రైతుల రుణాలను మాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఒకేసారి రూ. 2 లక్షల రుణాన్ని మాఫీ చేస్తామని ప్రకటించింది. ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకునే దిశగా చర్యలు ప్రారంభించింది. రైతు రుణమాఫీపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని.. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పారు. మరోవైపు 6 గ్యారంటీల్లో మిగిలిన పథకాలను అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది. ఇచ్చిన హామీలను 100 రోజుల్లోపే అమలు చేస్తామని సీఎం చాలాసార్లు చెప్పారు. ఆ మాట నెలబెట్టుకునే దిశగా కార్యాచరణ మొదలుపెట్టారు. త్వరలో గృహజ్యోతి పథకాన్ని అమలు చేయనున్నారు. ఇప్పటికే ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అర్హులను నిర్ణయించే ప్రక్రియ కొనసాగుతుంది. గృహజ్యోతి స్కీమ్ ద్వారా 200 యూనిట్ ఉచిత విద్యుత్ ను పేదలకు అందిస్తారు. అలాగే రూ. 500కే గ్యాస్ సిలిండర్లు అందించేందుకు చర్యలు చేపట్టారు. మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల పథకంపైనా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇలా 6 గ్యారంటీలను అమలు చేయడానికి చిత్తశుద్ధితో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది.

# జేఈఈ మెయిన్స్‌లో తెలుగు తేజాలు

(మొదటి పేజీ తరువాయి..)

ముగ్గురు చొప్పున ఉన్నారు. హరియాణ, ఢిల్లీ నుంచి ఇద్దరు చొప్పున, గుజరాత్, కర్ణాటక, తమిళనాడు నుంచి ఒక్కొక్కరు టాప్ స్కోరర్లలో ఉన్నారు. టాప్ 23 మందిలో అందరూ అబ్బాయిలే. హైదరాబాద్‌కు చెందిన రిషి శేఖర్ శుక్లా జాతీయ స్థాయిలో రెండో ర్యాంకు సాధించారు. కాగా, ఈసారి 100 పర్సంటైల్ సాధించిన వారిలో అమ్మాయిలు, జనరల్(ఈడబ్ల్యూఎస్), ఎస్సీ, ఎస్టీల నుంచి ఎవరూ లేరు. రెండోవిడత జేఈఈ మెయిన్స్ పరీక్ష ఏప్రిల్‌లో జరగనుండగా.. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను మే 26న నిర్వహించనున్నారు. ఈ పరీక్షల్లో వచ్చిన ర్యాంకుల ఆధారంగా దేశవ్యాప్తంగా ఉన్న 23 ఐఐటీల్లో ప్రవేశాలు జరుపుతారు. జేఈఈ మెయిన్స్‌లో బీసీ గురుకుల విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. బీసీ ఇంటర్మీడియట్ గురుకులం నుంచి 248 మంది హాజరుకాగా.. 98 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 50 మంది బాలికలు, 48 మంది బాలురు. ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, బీసీ గురుకుల కార్యదర్శి మల్లయ్యబట్టు అభినందించారు.

# చేతబడి నెపంతో తల్లీకొడుకుల దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి..)

కుమారుడు సమ్మయ్య (32) ఉన్నాడు. సమ్మయ్య దివ్యాంగుడు. వరంగల్‌లో ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా అదే గ్రామానికి చెందిన వారికి బంధువైన శివరాత్రి కుమారస్వామి తన కుటుంబానికి హాని కలిగించేలా సమ్మయ్య, సమ్మక్క మంత్రాలు, పూజలు చేస్తున్నారని, వారి తో తనకు ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యా దు చేశాడు. ఎస్సై రాణాప్రతాప్ ఇరువురినీ పిలి పించి మాట్లాడారు. మంగళవారం పెద్దల సమక్షంలో మరోసారి మాట్లాడుకుంటామని చెప్పి వెళ్లారు. అనుకున్న ప్రకారం.. మంగళవారం సమ్మక్క కు టుంబసభ్యులు స్టేషన్‌కు వచ్చారు. ఫిర్యాదుదా రుడు కుమారస్వామి రాకపోవడంతో పోలీసులు అతనికి ఫోన్ చేయగా తనకు వేరే పని ఉందని, మ రోరోజు మాట్లాడుకుంటామని చెప్పాడు. దీంతో పోలీసులు సమ్మక్క కుటుంబ సభ్యులను ఇంటికి వెళ్లమని చెప్పారు. పోలీస్‌స్టేషన్ నుంచి సమ్మక్క కుటుంబసభ్యులు ఆటోలో ఇంటికి వెళ్తుండగా.. అప్పటికే కాపుకాసిన కుమారస్వామి మరోవైపు నుంచి ఆటోలో వచ్చి అ డ్డుగా పెట్టాడు. తన ఆటోలోని ఇనుపరాడ్డును తీ సుకొని అందరూ చూస్తుండగానే ముందుగా సమ్మ క్క తలపై బలంగా కొట్టాడు. ఆమె తల పగిలి కిందపడగా, భర్త కొమురయ్య అడ్డుకోబోగా అతన్ని కూడా రాడ్‌తో కొట్టడంతో అతని చేయి విరిగి పడి పోయాడు. వికలాంగుడైన సమ్మయ్య ఆడ్డురాగా అతని తలపై రాడ్‌తో బాదాడు. అందరూ చూస్తుండగా అక్కడికక్కడే తల్లీకొడుకులు రక్తపు మడుగు లో చనిపోయారు.

# అంచనా 2,472కోట్లు..
# ఖర్చు 4,321కోట్లు

- మేడిగడ్డపై విజిలెన్స్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు!!
- 133.67 శాతం అంచనాలు పెంచిన గత ప్రభుత్వం

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి13:

మేడిగడ్డ బ్యారేజ్‌కు సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తెలంగాణ సర్కార్ విజిలెన్స్ విచారణ చేపట్టడంతో అనేక అక్రమాలు బయటపడ్డాయి. కేసీఆర్ సర్కార్ భారీగా అంచనాలను పెంచేసినట్టు విజిలెన్స్ విచారణలో తేలింది. మేడిగడ్డ ప్రాజెక్టు మొదట అంచనా రూ.2వేల 472 కోట్లు. ఏకంగా 133.67 శాతం అంచనాలు గత ప్రభుత్వం పెంచేసింది. 4 వేల 321 కోట్లు ఖర్చు చేసింది కేసీఆర్ సర్కార్. ఈ విషయాలను ఆధారాలతో సహా విజిలెన్స్ బయటపెట్టింది.డ్యామ్ కుంగిపోవడానికి గల అనేక కారణాలు, అనుమానాలను తెరపైకి తీసుకొచ్చింది విజిలెన్స్. డ్యామ్ నిర్మాణం పూర్తయ్యాక కాఫర్ డ్యామ్, షీట్ పైల్స్‌ను తొలగించలేదు. అందువల్లే పియర్స్ కుంగి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తం చేసింది. నదీ సహజ ప్రవాహంపై కాఫర్ డ్యామ్ ప్రభావం పడిందని తేల్చింది. డిజైన్‌లో ఉన్నట్లుగా కటాఫ్ వాల్స్‌కు, రాఫ్ట్ వాల్స్‌కు మధ్య నిర్మాణం జరగలేదని విజిలెన్స్ విచారణలో తేలింది. అసలు నిర్మాణమే పూర్తి కాకపోయినా 2019న సెప్టెంబర్ 10న సర్టిఫికెట్ జారీ చేసింది. పనులు పూర్తికాకుండానే 2021 మార్చి 15న ఏజెన్సీకి పనులు పూర్తైనట్లు సర్టిఫికెట్ ఇచ్చేసింది అప్పటి గులాబీ సర్కార్. ఇంజనీర్ ఇన్ ఛార్జ్ ఇచ్చిన నోటీసును కూడా పట్టించుకోకుండా రూ. 159 కోట్ల సెక్యూరిటీస్ కూడా విడుదల చేసింది.ప్రాజెక్ట్ నిర్మాణ అనుమతుల విషయంలో కూడా భారీగా లోపాలు ఉన్నట్టు తేల్చింది విజిలెన్స్. అసలు అనేక నిర్మాణాలకు ఉన్నతాధికారుల అనుమతే లేనట్టు తేల్చింది. 2019 జూన్ 19న బ్యారేజ్ ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకూ ఏ ఏజెన్సీ గానీ, నీటి పారుదల శాఖ గాని ఎలాంటి తనిఖీలు, పరిశీలనలు చేయలేదని మొత్తం మేడిగడ్డ బ్యారేజ్ నిర్వహణ అస్తవ్యస్థంగా ఉందని తెలిపింది. ప్రతి వర్షాకాలం తర్వాత మేడిగడ్డ బ్యారేజ్ యాప్రాన్ ప్రాంతాన్ని మెయింటెనెన్స్ చేయాలి. కానీ అలా జరగలేదు. నిబంధనల ప్రకారం బ్యారేజ్ లో నీటి నిల్వల పెంపు, తగ్గుదల స్థాయిలను సరిగా మెయింటైన్ చేయలేదు. అసలు బ్యారేజ్ నిర్మించిన కాంట్రాక్టర్ నిర్మాణ పనుల మొత్తాన్ని పూర్తిచేయనే లేదని తేల్చింది విజిలెన్స్.మరో సంచలన విషయాన్ని బయట పెట్టింది విజిలెన్స్ రిపోర్ట్. లీకైన 6, 7, 8 పిల్లర్లను అస్సలు కాంట్రాక్ట్ సంస్థ ఎల్ అండ్ టి నిర్మించలేదు. ఆ పిల్లర్లను సబ్ కాంట్రాక్ట్ సంస్థ నిర్మించింది. ఈ వ్యవహారంపై పూర్తి ఆధారాలను విజిలెన్స్ సేకరించింది. మరో వైపు 3-డీ నమూనాల అధ్యయనాల ప్రకారం బ్యారేజ్ ఎగువ దిగువన వరద ప్రవాహాన్ని తగ్గించే పనులు చేపట్టనట్టు కూడా గుర్తించింది. ప్రాజెక్టులో ఏవైనా లోపాలున్నా.. నిర్మాణంలో అవకతవకలున్నా.. సరిచేయాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థదే. కానీ ప్రాజెక్ట్ కుంగిన తర్వాత అలా జరిగే అవకాశం లేకుండా పోయింది. ఎందుకంటే 2021లో కంప్లీషన్ సర్టిఫికెట్ ఇవ్వడానికి ముందే డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ 2020 నవంబర్ 11 నుంచి మొదలవుతుందంటూ ఇంజినీర్ ఇన్ చీఫ్ లేఖ విడుదల చేశారు. వాస్తవానికి బ్యారేజ్ పూర్తిగా నిర్మించి.. రెండేళ్లు పూర్తయిన తర్వాత అంతా బాగుంది అనుకుంటేనే ఈ లయబిలిటీ సర్టిఫికెట్ ఇవ్వాలి. కానీ ఇంజినీర్ ఇన్ చీఫ్ నిర్మాణం పూర్తికాకుండానే ఈ సర్టిఫికెట్ ఇచ్చేశారు. అంతేకాదు సంస్థ సమర్పించిన బ్యాంక్ గ్యారంటీల తిరిగి చెల్లింపుకు అధికారులు అనుమతినిచ్చేశారు. దీంతో ఇప్పుడీ భారం మొత్తం ప్రజలపై పడనుంది. దీనిపై ఇంజినీర్ ఇన్ చీఫ్ పై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని సిఫార్స్ చేసింది విజిలెన్స్. బ్యారేజ్ కుంగుబాటుకు గల కారణాలు కోసం ప్రాజెక్టు డిజైన్స్ అండ్ డ్రాయింగ్స్ పరిశీలించాలని విజిలెన్స్ రిపోర్ట్ అభిప్రాయం వ్యక్తం చేసింది. వాటితోపాటు జియోలాజిక్ ఇన్వెస్టిగేషన్ తో బ్యారేజ్ లోని అన్ని కాంపోనెన్లు డిజైన్ ప్రకారమే ఉన్నాయా? ఒక దానికొకటి అనుసంధానమై పటిష్టంగా ఉన్నాయా? అన్న విషయాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటిని ఏర్పాటు చేయాలని విజిలెన్స్ నివేదిక ప్రభుత్వనికి సిఫార్స్ చేసింది.

## కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతపై తీర్మానం

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి13:




తెలంగాణ ప్రభుత్వం విధించిన షరతులను అంగీకరిస్తేనే ఉమ్మడి ప్రాజెక్టులను కృష్ణా నది యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి)కి అప్పగించాలని, షరతులను అంగీకరించకపోతే అప్పగించేది లేదని తెలంగాణ అసెంబ్లీలో తీర్మానించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంతి ఉత్తమ కుమార్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. పరీవాహక ప్రాంతం, కరువు పీడిత ప్రాంతం, బేసిన్ జనాభా, సాగు చేయదగిన ప్రాంతం ఆధారంగా రెండు తెలుగు రాష్ట్రాలకు నీటి కేటాయింపులు చేయాలి చేయాలని, కృష్ణా వాటర్ డిస్‌పూట్ ట్రిబ్యునల్ (కెడబ్ల్యుడిటి) ప్రకారం ప్రాధాన్యతపై మొదట బేసిన్ అవసరాలు తీర్చాలని, సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడబ్ల్యుసి) నిబంధనల ప్రకారం శ్రీశైలం నుంచి జలాలను వినియోగిం చుకోవడానికి అనుమతి ఇవ్వాలని, కృష్ణా బేసిన్ బయట ప్రాజెక్టులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నీటిని తరలించరాదని అసెంబ్లీ డిమాండ్ చేసింది. ఈ షరతులకు అంగీకరించకుండా కృష్ణా ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు అప్పగించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. 'కృష్ణా నది దక్షిణ తెలంగాణా ప్రాంతాలకు నీటిపారుదల, తాగునీటి అవసరాలకు జీవనాధారం. బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ద్వారా ఆంధ ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 811 టిఎంసిల నీటిని కేటాయించారు. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా గణనీయమైన నీటిపారుదల సామర్థ్యాన్ని సృష్టించాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కృష్ణా బేసిన్ అవసరాలపై తగిన శ్రద్ధ చూపకపోవడంతో అప్పటి ప్రభుత్వం తెలంగాణకు 299 టిఎంసిలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టిఎంసిల నీటి భాగస్వామ్యానికి రెండు రాష్ట్రాల మధ్య తీవ్ర అన్యాయమైన నిష్పత్తికి అంగీకరించింది. ఎపి పునర్ వ్యవస్థీకరణ చట్టం 2014 ద్వారా, రెండు రాష్ట్రాల మధ్య నీటి భాగస్వా మ్యాన్ని నియంత్రించడానికి కెఆర్ఎంబి సృష్టిం చబడింది. తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఉమ్మడి ప్రాజెక్టులు అంటే శ్రీశైలం డ్యాం, నాగార్జునసాగర్ డ్యామ్‌లను కెఆర్ఎంబి నియం త్రణకు అప్పగించాలని కూడా అప్పటి ప్రభుత్వం ప్రతిపాదించింది' అంటూ తెలంగాణ ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సోమవారం అసెంబ్లీలో తీర్మానంలో పేర్కొన్నారు. ఈ తీర్మానంపై చర్చ సందర్భంగా అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. కృష్ణా ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించేందుకు మీరే అంగీకారం తెలిపారని మంత్రి ఉత్తమ్, బిఆర్ఎస్ సభ్యులు హరీష్‌రావు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. ఈ సమయంలో సిఎం రేవంత్‌రెడ్డి కల్పించుకొని, దొంగలకు సద్ది మోసే విధానం మంచిది కాదని బిఆర్ఎస్ సభ్యులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సభలో కృష్ణా జలాలపై చర్చ జరుగుతుంటే విపక్షనేత కెసిఆర్ ఫామ్ హౌస్‌లో పడుకుంటారా? ఆయన నిబద్ధత ఇదేనా? అని ప్రశ్నించారు. తీర్మానానికి అనుకూలమా.. వ్యతిరే కమా..అనేది స్పష్టం చేయాలని ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీని కోరారు. హరీష్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన నల్గొండ సభ వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తీర్మానం పెట్టిందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే ప్రాజెక్టులను కెఆర్ఎంబికు అప్పగించిందని విమర్శించారు. కృష్ణా జలాల వినియోగంపై మంత్రి ఉత్తమ్ అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సభ్యులకు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు మేలు జరిగేలా గత సిఎం కెసిఆర్ వ్యవహరించారని ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ టెండర్లను అపెక్స్ సమావేశంలో అడ్డుకునే అవకాశం ఉన్నా ఆ సమావేశానికి ఆయన ఉద్దేశపూర్వకంగా హాజరు కాలేదని విమర్శించారు. పోతిరెడ్డిపాడు నుంచి నీటిని అక్రమంగా తరలించుకుపోతున్నా అడ్డు చెప్పలేదన్నారు. గత ప్రభుత్వ నిర్ణయాలతో జరిగిన జలదోపిడీని అడ్డుకునేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులను ఒత్తిడికి గురిచేసి తాము చెప్పినట్లే చేయాలని గత ప్రభుత్వం వారితో తప్పులు చేయించిందని దుయ్యబట్టారు. అధికారుల్లో బిఆర్ఎస్ ఏజెంట్లు చాలామంది ఉన్నారని, వారిపై త్వరలో చర్యలు ఉంటాయని అన్నారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ చంద్రబాబు రెండోసారి సిఎం కాకూడదని కెసిఆర్ భావించారన్నారు. జగన్‌కు రాజకీయంగా లబ్ది చేకూర్చాలనే ప్రాజెక్టుల విషయంలో మెతకవైఖరి ప్రదర్శించారని అన్నారు.

## గృహజ్యోతి అర్హుల లెక్క తేలుస్తున్న అధికారులు

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి 13:




రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఒకటైన 'గృహజ్యోతి పథకం' అమలుకు చర్యలు వేగవంతం చేసింది. గృహ వినియోగదారులకు నెలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. దీనికి అనుగుణంగా కచ్చితమైన అర్హుల లెక్కతేల్చే పనిలో పడ్డారు. ఉదాహరణకు వికారాబాద్ జిల్లానే తీసుకుంటే.. దీని పరిధిలో పరిగి, కొడంగల్, వికారాబాద్, తాండూరు నియోజకవర్గాలున్నాయి. నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడుతున్న నివాసాలు 1.9 లక్షలు ఉన్నట్లు అధికారుల అంచనా. ఆ మేరకు ప్రభుత్వానికి జాబితా పంపించారు. మొత్తం విద్యుత్తు సర్వీసు లెక్కలతో పాటు 200 యూనిట్లలోపు విద్యుత్తును వినియోగించే గృహాల లెక్కలు సైతం తీశారు. మరింత లోతుగా పరిశీలించి వివరాలు సేకరించే పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు. అర్హులందరికీ ఉచిత విద్యుత్తు అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు.గ్రామాలు, పట్టణాల్లో లైన్‌మెన్లు, ఏజెన్సీ బిల్లింగ్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి బిల్లింగ్, ఐఆర్ మిషన్లతో ఇంటింటికీ వెళ్లి, విద్యుత్తు మీటర్ ఎవరి పేరిట ఉందో తెలుసుకొని వివరాలను ఐఆర్ మిషన్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు.ఆధార్ కార్డు, పాత రేషన్ కార్డు వివరాలు నమోదు చేస్తున్నారు. రేషన్ కార్డు లేకపోతే ఆ కాలమ్‌ను వదిలేస్తున్నారు. అద్దె ఇళ్లలో ఉన్న వారి వివరాలను కూడా సేకరిస్తున్నారు. ఈ నెల 15లోగా అందరి వివరాలు పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. జనవరి తాలూకూ ఇళ్ల విద్యుత్తు బిల్లుల వసూళ్లకు వెళ్తున్న సిబ్బంది పనిలో పనిగా వివరాలు సేకరిస్తున్నారు. గ్యారంటీ పథకాల్లో భాగంగా ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు వంటి పథకాలను అమలు చేసింది. వీటితో పాటు ఇటీవలే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల్లో సైతం 200 యూనిట్ల విద్యుత్తు వినియోగానికి సంబంధించిన అంశం పొందుపర్చి వివరాలు సేకరించడంతో ఈ పథకాన్ని సైతం త్వరలో ప్రభుత్వం అమలు చేస్తుందని వినియోగదారులు భావిస్తున్నారు. మరోవైపు ఈ పథకం అమలుకు సంబంధించి మార్గదర్శకాలు ఇంకా ఖరారు కాలేదు. వాటి జారీ అనంతరమే ఉచిత విద్యుత్తు ఎవరికి వర్తిస్తుందనేది తేలుతుంది.

## సీఎంతో జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ భేటీ

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి13:

తెలంగాణలో కాంగ్రెస్ అధికారం అధిష్ఠించిన నాటి నుంచి అనేక మంది బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తున్నారు. అదే తరుణంలో మరో బీఆర్ఎస్ నాయకురాలు కూడా అదే బాట పట్టారు. గ్రేటర్ హైదరా బాద్ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌లు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశామన్నారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్‌లో అసం తృప్తిగా ఉన్న శ్రీలత.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపునుంచి బరిలో నిలవాలని భావిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగానే సికింద్రాబాద్ నుంచి లోక్‌సభ టికెట్‌ను ఆశిస్తున్నట్లు తెలుస్తున్నపట్టికి.. దీనిపై ఎలాంటి స్పష్టత రాలేదు. భవిష్యత్తులో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. బీఆర్ఎస్ తెలంగాణలో అధికారం కోల్పోయినప్పటినుంచి ఆ పార్టీ నాయ కుల్లో అనేక మంది కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు ఆశక్తి చూపుతున్నారు. అప్పట్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నలుగురు రేవంత్ రెడ్డిని కలవడంపై పెద చర్చే జరిగింది. అయితే, తమ నియోజకవర్గల్లో అభివృద్ధిపై నిధులు మంజూరు చేయాలని కోరేందుకే సీఎంను కాలిశాము తప్ప పార్టీ మారే ఉద్దేశం లేదని వారు చెప్పుకోచ్చారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజ యలక్ష్మి కూడా సీఎంను కలిసి.. హైదరాబాద్‌లోని పలు ప్రాజెక్టుల గురించి ఆయనతో చర్చించినట్లు తెలిపారు. అంతే కాదు కేటీఆర్‌తో అత్యంత సన్నిహితంగా మెలిగిన వారిలో ఒకరు మాజీ జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్. ఆయన కూడా ముఖ్యమంత్రిని కలిసి.. మల్కాజ్‌గిరి లేద సికింద్రాబాద్ లోక్‌సభ టికెట్ ఆశిస్తున్నట్లు రాజకీయ వార్గాల్లో చర్చలు వినిపిస్తున్నాయి.రామ్మోహన్ కలిసిన వారం వ్యవధిలోనే ఇప్పుడు డిప్యూటీ మేయర్ దంపతులు ముఖ్యమంత్రిని కలవడంతో ఇంకెంతమంది పార్టీని



వీడనున్నారు అనే సందేహాలు మొదలైయ్యాయి. గత ఎన్నికల్లో జీహెచ్ ఎంసీలో తక్కువ సీట్లు సాధించిన హస్తం పార్టీ.. ఈ సారి గెలుపే లక్ష్యంగా వ్యూహాలు సిద్దం చేస్తోంది. అందులో భాగంగానే ఈ చర్చలు జరుగు తున్నాయని పార్టీ వర్గల్లో చర్చలు సాగుతున్న.. వీటిపై మరి కొన్ని రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## టీఎస్ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్‌గా కే.అపూర్వరావు బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి13:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) నూతన జాయింట్ డైరక్టర్ గా కె.అపూర్వ రావు (ఐపీఎస్) బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బస్ భవన్ లోని తన ఛాంబర్ లో ఆమె మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. సీఐడీ, ఎస్పీగా విధులు నిర్వర్తిస్తోన్న అపూర్వరావుని టీఎస్ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ గా ప్రభుత్వం సోమవారం నియమించింది. హైదరాబాద్ చెందిన ఆమె.. 2014 ఐపీఎస్ బ్యాచ్ అధికారిణి. వనపర్తి, గద్వాల, నల్లగొండ జిల్లాలకు ఎస్పీగా గతంలో పనిచేశారు. టీఎస్ఆర్టీసీకి జాయింట్ డైరెక్టర్ గా ఒక మహిళా ఐపీఎస్ అధికారిణి నియమితుల వడం ఇదే తొలిసారి. టీఎస్ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కె.అపూర్వరావుకు సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ (ఐపీఎస్) శుభాకాంక్షలు తెలియజేశారు. సంస్థ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేయాలని ఆమెకు సూచించారు. ప్రజా రవాణా వ్యవస్థను ప్రాముఖ్యతను గుర్తించి టీఎస్ఆర్టీసీ చరిత్రలో తొలిసారిగా మహిళా ఐపీఎస్ అధికారిని జాయింట్ డైరెక్టర్ గా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సజ్జనర్ కృతజ్ఞతలు తెలియజేశారు.తనను జాయింట్ డైరెక్టర్ గా నియమించిందుకు ఈ సందర్బంగా ప్రభుత్వానికి కె.అపూర్వరావు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు సౌకర్య పథకం విజయవంతంగా అమలవుతోందని, ఆ పథకం మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఆమె అన్నారు. దేశ ప్రజా రవాణా వ్యవస్థలో తనదైన ముద్ర వేస్తోన్న టీఎస్ఆర్టీసీ వృద్ధికి పాటుపడతానని చెప్పారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అపూర్వ రావుకి ఆర్టీసీ ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణలో బదిలీల పర్వం

- 40మంది మున్సిపల్ కమిషనర్లకు స్థాన చలనం

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి13:


తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతోంది. తాజాగా 40 మంది మున్సిపల్ కమి షనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. బుధవారంలోగా బదిలీ చేసిన కార్యాలయంలో రిపోర్ట్ చేయాల ని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ 40 మంది మున్సిపల్ కమిషనర్లు బుధవారమే కొత్త కార్యాలయంలో బాధ్యతలు తీసుకోవాలి. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదీల ప్రక్రియ కొనసాగుతోంది. చాలా శాఖల్లోనూ అధికారులకు స్థానచలనం కలుగుతోంది. ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖలోకి 395 మంది ఎంపీడీవోలను సర్కార్ వేరే చోటుకి పంపింది. అలాగే ఎక్సైజ్ శాఖలోనూ భారీగా బదిలీలు జరిగాయి.మరో రెండు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగ నున్న నేపథ్యంలో ఈ బదిలీలు జరుగుతున్నాయి. ఈసీ మార్గదర్శకాలతో ప్రభుత్వం 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లకు స్థాన చలనం కల్పించింది. ఈ క్రమంలోనే తాజాగా కాంగ్రెస్ సర్కార్ 40 మంది మున్సిపల్ కమిషర్లను బదిలీ చేసింది.రానున్న రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారు లకు స్థానచలనం జరిగే అవకాశాలున్నాయి. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందు ఎన్నికల విధులకు అనుబంధంగా ఉండే శాఖల్లోకి అధికా రులను బదిలీ చేసే అవకాశం ఉంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వస్తుందని భావిస్తున్నారు.

## హైదరాబాద్-విజయవాడ హైవే.. మరమ్మతులకు మోక్షం

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి 13:

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిలోని ప్రమాదకర ప్రాంతాల(బ్లాక్ స్పాట్స్) దిద్దుబాటుకు మార్గం సుగమంకానుంది. ఎట్టకేలకు ఆరుగురు గుత్తేదారులు టెండర్ల దాఖలుకు ముందుకు వచ్చారు. గుత్తేదారులు ముందుకు రాకపోవటంతో పలు దఫాలు వాయిదా పడిన ప్రక్రియ ఈ సారైనా కొలిక్కి వస్తుందనే ఆశాభావాన్ని అధికారులు వ్యక్తంచేస్తున్నారు. హైదరాబాద్-విజయ వాడ జాతీయ రహదారిలో పంతంగి టోల్‌ఎ÷-లాజా నుంచి తెలంగాణ సరిహద్దులోని నల్లబం డగూడెం వరకు సుమారు 17 ప్రాంతాల్లో తరచుగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వాటి ని చక్కదిద్దాలని గడిచిన కొన్నేళ్లుగా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.రాష్ట్రం విడిపోయిన కారణంగా వాహనాల రద్దీ తగ్గిన నేపథ్యంలో నాలుగు వరసల రహదారిని ఆరు వరసలకు విస్తరించే అవకా శం లేదని, ప్రమాదకర ప్రాంతాలను సరిదిద్దేందుకు త్వరలో టెండర్లు ఆహ్వానిస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గడచిన ఏడాది లోక్‌సభలో ప్రకటించారు. మేరకు గతేడు జూన్ నెలలో తొలిసారి టెండర్లు ఆహ్వానించారు. గుత్తేదారుల ముందుకు రాలేదు. తర్వాత మరో రెండుసార్లు టెండర్లు పిలిచినా ఇదే పరిస్థితి. నాలుగో దఫా టెండర్లు ఆహ్వానించిన సందర్భంలో ముగ్గురు గుత్తేదారులు టెండర్లు దాఖలు చేయగా సాంకేతిక స్థాయిలో ఒకరు అన ర్హతకు గురయ్యారు. ఆర్థిక బిడ్ల సమయంలో మరొకరు అనర్హతకు గురికావడంతో ఒక్కరే పోటీలో మిగిలారు. దీంతో కేంద్రం టెండరు రద్దు చేసింది. మరోదఫా రెండు సార్లు నోటిఫికేషన్ జారీ చేసినా ఫలితం లేకపోయింది. తాజాగా గతేడు డిసెంబరులో మరోదఫా కేంద్రం టెండర్లు ఆహ్వా నించింది. టెండర్లు దాఖలు చేసేందుకు ఈ నెల పదో తేదీ చివరి గడువు కావటంతో ఆరుగురు గుత్తేదారులు ముందుకొచ్చారు. సాంకేతికంగా ఆరు టెండర్లు అర్హత పొందినట్లు సమాచారం. 17 ప్రాంతాల్లో దిద్దుబాటు పనులకు రూ.326 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు.

## శివరాత్రికి వేయిస్తంభాల గుడి కల్యాణ మండపం రెడీ..



వరంగల్, నేటి ఫోకస్ న్యూస్-ఫబ్రవరి 13:

హనుమకొండలోని చారిత్రక వేయిస్తంభాల గుడి ఆవరణలో నిర్మిస్తున్న కల్యాణ మండపం పనులు దాదాపు కొలిక్కి వచ్చాయి. వచ్చే శివరాత్రి నాటికి మండపాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లేదా కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు సమాచారం. 2005లో ప్రాచీన కల్యాణమండపాన్ని తొలగించి పునర్నిర్మాణ పనులు ప్రారంభించారు. నిధుల విడుదలలో జాప్యం, స్థపతితో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఏళ్ల తరబడి పనులు కొనసాగాయి. రెండేళ్ల కిందట కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండపాన్ని సందర్శించి తగినన్ని నిధుల విడుదలకు ఆదేశాలివ్వడంతో పనుల్లో వేగం పెరిగింది. వేయిస్తంభాల గుడికి, మండపానికి మధ్యనున్న భారీ రాతిగోడను తాజాగా కూల్చివేసి.. ఈ రెండింటినీ అనుసంధానించారు. కాకతీయుల కాలంలో శాండ్‌బాక్స్ పరిజ్ఞానంతో నిర్మించిన ఈ కట్టడాన్ని మళ్లీ అదే రీతిలో పునర్నిర్మించారు. దీన్ని తిలకించే భాగ్యం పర్యాటకులకు త్వరలో కలగనుంది. ఇంతవరకు కల్యాణమండపానికి కేంద్ర పురావస్తు శాఖ రూ.17 కోట్ల వరకు వెచ్చించింది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం మండపం పనులను పరిశీలించనున్నారు.





# త్వరలో ఓటీటీలోకి బాలీవుడ్ యాక్షన్ మూవీ..

**హృతిక్ రోషన్, దీపికా** పదుకోన్ జంటగా నటించిన బాలీవుడ్ యాక్షన్ మూవీ ఫైటర్. ఈ మూవీకి సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించాడు. గతేడాది దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ షారుక్ ఖాన్ హీరోగా తెరకెక్కించిన పఠాన్ మూవీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ అయింది.దీనితో ఫైటర్ మూవీకి విడుదలకు ముందు భారీ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి..భారీ అంచనాలతో ఈ ఏడాది రిపబ్లిక్ డే కానుకగా రిలీజ్ అయిన ఫైటర్ మూవీకి మిక్స్ టాక్ వచ్చింది. 19 రోజుల్లో ఈ మూవీ రూ.340 కోట్లు వసూలు చేసింది. సినిమాకు మిక్స్‌డ్ టాక్ వచ్చినా.. బాక్సాఫీస్ దగ్గర మాత్రం అద్భుతాలు చేయలేకపోయింది. ఇక ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ రిలీజ్‌కు సిద్ధమవు తున్నట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్' ఈ సినిమా ఓటీటీ హక్కులను సొంతం చేసుకుంది. అయితేఫైటర్ మూవీ జనవరి 25న థియేటర్లలోకి రాగా.. రెండు నెలలోపే అంటే మార్చి 21న నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది.అయితే దీనిపై ఇప్పటి వరకూ అధికారిక సమాచారం ఏదీ రాలేదు. ఈ చిత్రంలో అనిల్ కపూర్ ఓ కీలకమైన పాత్ర పోషించారు. ఫైటర్ మూవీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సాహ సాల చుట్టూ తిరుగుతుంది. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా వచ్చిన మరో బాలీవుడ్ సినిమా కావడంతో ఆ దేశం నుంచి ఈ మూవీపై ఎన్నో విమర్శలు వచ్చాయి. అయితే వీటికి మూవీ టీమ్ గట్టిగానే సమాధానం ఇచ్చింది.అయితే ఫైటర్ మూవీ ఈ మధ్య వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా ఎవరిపై చిత్రీకరించారో అదే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మూవీ టీమ్‌కి పెద్ద షాక్ ఇచ్చింది. ఫైటర్ చిత్రంలో హృతిక్ రోషన్, దీపికా పదుకోన్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ యూనిఫాం ధరించి లిప్ లాక్ సన్నివేశాల్లో నటించారు. దీనిపై అభ్యంతరం తెలుపుతూ ఐఏఎఫ్ అధికారి వింగ్ కమాండర్ సౌమ్య దీప్ దాస్ నోటీసులు పంపించారు. ఐఏఎఫ్ యూనిఫాం కేవలం దుస్తులు మాత్రమే కాదని, విధి నిర్వహణ, దేశ భద్రత, నిస్వార్థ సేవ పట్ల అచంచలమైన నిబద్ధతకు బలమైన చిహ్నమని ఆ నోటీసులో వారు పేర్కొన్నారు.అలాంటి ఉన్నతమైన దుస్తులు ధరించి లిప్ కిస్ పెట్టుకోవడం, శృంగారంతో బంధాలను ప్రోత్సహించే సన్నివేశానికి ఉపయోగించడం అంటే వాయుసేన అధికారులను కించపరచడమే అవుతుందని వారు అభిప్రాయపడ్డారు.



# వరుస ప్రాజెక్టులతో రజనీ బిజీబిజీ..



యంగ్ హీరోలను స్పీడున్నోళ్లు అంటుంటాం. కానీ సీనియర్ల స్పీడు చూస్తుంటే, వి వాంట్ టు ఫాలో ఫాలో యూ అనాలనిపించేలా ఉంది. నేము, ఫేము వాళ్లకి ఊరికి రాదనిపిస్తోంది. మరీ ముఖ్యంగా రజనీ ఫిల్మోగ్రఫీలో లైనప్ చూస్తుంటే... సూపర్ తలైవా అనాలనిపిస్తోంది ఫ్యాన్స్ కి. ఏడు పదులు దాటిన ఏజ్‌లో రఫ్ఫాడించేస్తున్నారు రజనీకాంత్. వయసుకు తగ్గ కేరక్టర్లు సెలక్ట్ చేసుకుంటూ, ఫ్యాన్స్ కి ఏం కావాలో గుర్తుపెట్టుకుని శాటిస్‌ఫై చేస్తూ వారెవా అనిపించుకుంటు న్నారు. యంగ్ హీరోలను స్పీడున్నోళ్లు అంటుంటాం. కానీ సీనియర్ల స్పీడు చూస్తుంటే, వి వాంట్ టు ఫాలో ఫాలో యూ అనాలనిపించేలా ఉంది. నేము, ఫేము వాళ్లకి ఊరికి రాదనిపిస్తోంది. మరీ ముఖ్యంగా రజనీ ఫిల్మోగ్రఫీలో లైనప్ చూస్తుంటే... సూపర్ తలైవా అనాలనిపిస్తోంది ఫ్యాన్స్ కి.ఏడు పదులు దాటిన ఏజ్‌లో రఫ్ఫాడించేస్తున్నారు రజనీకాంత్. వయసుకు తగ్గ కేరక్టర్లు సెలక్ట్ చేసుకుంటూ, ఫ్యాన్స్ కి ఏం కావాలో గుర్తుపెట్టుకుని శాటిస్‌ఫై చేస్తూ వారెవా అనిపించుకుంటున్నారు. ఈమధ్య జైలర్‌లో రజనీకాంత్‌ని చూసిన వారు, తలైవర్ ఈజ్ బ్యాక్ అని అన్నారు. నెల్సన్‌తో మళ్లీ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారు.జైలర్ సక్సెస్ ఎంజాయ్ చేస్తూ, అందరి ప్రశంసలు అందుకుంటూనే లాల్‌సలామ్ కంప్లీట్ చేశారు రజనీ. కూతురి కోసం చేసిన ఈ కు నెగటివ్ టాక్ స్ప్రెడ్ అయింది. అయినా పట్టించుకోకుండా వాట్ నెక్స్ట్ అంటూ మూవ్ అవుతున్నారు తలైవర్. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో చేయనున్నారు రజనీకాంత్. విక్రమ్, లియో నచ్చి లోకేష్‌కి కాల్షీట్ ఇచ్చారు సూపర్‌స్టార్. రజనీ ఫ్యాన్‌గా తాను ఈ చేస్తానని అనౌన్స్ చేశారు లోకేష్. ప్రస్తుతం జ్ఞానవేల్ షూటింగ్‌తో బిజీగా ఉన్నారు.

# అలాంటి పాత్ర ఇవ్వకండి

**దయచేసి నాకు మీలో అవకాశం** ఇవ్వకండి అంటూ సందీప్‌రెడ్డి వంగాను ఉద్దేశించి రిక్వెస్ట్ చేశారు కంగనా రనౌత్. చాలా మంది హీరోయిన్లు కెరీర్‌లో కొన్ని లాంగ్వేజెస్‌కి పరిమితమ వుతుంటారు. కానీ శోభిత ధూళిపాళ అలా కాదు. నార్త్‌కి వెళ్లక ముందే, అక్కడివారితో మంచి బాండింగ్ క్రియేట్ చేసుకుంటు న్నారు నటి కీర్తి సురేష్. జాన్వీ, కీర్తి మధ్య జరిగిన సంభాషణ ఆకట్టుకుంటోంది. దయచేసి నాకు మీ లో అవకాశం ఇవ్వకండి అంటూ సందీప్‌రెడ్డి వంగాను ఉద్దేశించి రిక్వెస్ట్ చేశారు కంగనా రనౌత్. ఒకవేళ తన మాట కాదని సందీప్ ఛాన్స్ ఇస్తే, ఆయన ల్లోని ఆల్ఫా మేల్ కేరక్టర్లు ఫెమినిస్టులుగా మారిపోవాల్సివస్తుందని, అలాంట పుడులు ఫ్లాప్ అవుతాయన్నారు. సందీప్ డైరక్ట్ చేసిన యానిమల్ మీద కంగన విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. ఆ మాటలకు స్పోర్టివ్‌గా రియాక్ట్ అయిన సందీప్ రెడ్డి వంగా వ్యక్తిత్వాన్ని ప్రశంసించారు కంగన.చాలా మంది హీరోయిన్లు కెరీర్‌లో కొన్ని లాంగ్వేజెస్‌కి పరిమితమవుతుంటారు. కానీ శోభిత ధూళిపాళ అలా కాదు. ఏ భాషలో ఏ కథ నచ్చితే అక్కడ చేసుకుంటూ ముందుకెళ్తుంటారు. తెలుగు, తమిళ్, హిందీను దాటేసి హాలీవుడ్ తలుపు తట్టేశారు తెలుగమ్మాయి శోభిత.కథ వినగానే డిఫరెంట్‌గా అనిపిస్తే చాలు, ఇంకా కూడా భాషలను, సరిహద్దులను గురించి ఆలోచించే పరిస్థితి లేదంటున్నారు శోభిత. లేటెస్ట్ ప్రాజెక్ట్ మంకీ మ్యాన్ తన మీద తనకున్న నమ్మకాన్ని మరింతగా పెంచిందని చెప్పారు. యాక్టింగ్‌కి స్కోప్ ఉన్న కేరక్టర్ చేసినప్పుడు ఆ ఆనందమే వేరుగా ఉంటుందని అంటున్నారు శోభిత. నార్త్ కి వెళ్లకముందే, అక్కడివారితో మంచి బాండింగ్ క్రియేట్ చేసుకుంటున్నారు నటి కీర్తి సురేష్. ఆమె హీరోయిన్‌గా అట్లీ ప్రొడక్షన్‌లో నటిస్తున్న బేబీ జాన్. ఈ టీజర్ గురించి కీర్తి పెట్టిన స్టేటస్‌కి జాన్వీ స్పందించారు.అందులోనూ హీరో వరుణ్‌ధావన్ సెంట్రిక్‌గా ఇంట్రస్టింగ్ కాన్వర్జేషన్ నడిచింది. ఎక్స్ క్యూజ్‌మీ బేబీ జాన్, వాట్ హేవ్ యు డన్ టు బేబీ వరుణ్ ధావన్ అంటూ జాన్వీ ప్రశ్నించారు. ఇందుకు... 'దేర్ ఈజ్ నో బేబీ వరుణ్‌ధావన్" అంటూ సరదాగా స్పందించారు కీర్తి. జాన్వీ, కీర్తి మధ్య జరిగిన సంభాషణ ఆకట్టుకుంటోంది.

# మరింత అందంగా మెరిసిపోతున్న శ్రీముఖి



**బుల్లితెరపై టాప్** యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ప్రస్తుతం వరుసగా లు.. ఇటు రియాల్టీ షోలకు హోస్టింగ్ చేస్తూ ఫుల్ బిజీగా ఉంటుం ది ఈ అందాల యాంకర మ్మ. జులాయితో నటిగా కెరీర్ ప్రారంభించిన శ్రీముఖి.. నేను శైలజతో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత కొన్ని చిత్రాల్లో సహాయ నటిగా కనిపించి మెప్పించింది. చివరిసారిగా మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ మూవీలో కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. బుల్లితెరపై టాప్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ప్రస్తుతం వరుసగా లు.. ఇటు రియాల్టీ షోలకు హోస్టింగ్ చేస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది ఈ అందాల యాంకరమ్మ. జులాయి తో నటిగా కెరీర్ ప్రారంభించిన శ్రీముఖి.. నేను శైలజ తో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత కొన్ని చిత్రాల్లో సహయ నటిగా కనిపించి మెప్పించింది.చివరిసారిగా మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ మూవీలో కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు.ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో నిత్యం చురుకుగా ఉండే శ్రీముఖి.. ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తూ నెట్టింట సందడి చేస్తుంటుంది. తాజాగా షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి.పర్పుల్ కలర్ డ్రెస్‌లో ఎంతో అందంగా మెరిసిపోతుంది రాములమ్మ. స్టార్ మాలో వస్తున్న సూపర్ సింగర్స్ షో కోసం ఇలా ముస్తాబయ్యింది శ్రీముఖి. ఎంతో అందంగా ఉంది కదా.




# త్వరలో మరో పోరాటానికి సిద్ధం

**యంగ్ టైగర్ ఎన్టీఆర్** మరో వార్‌కి రెడీ అవుతున్నాడు. ఫిబ్రవరి 14 నుంచి దేవర నెక్స్ట్ షెడ్యూల్ ని స్టార్ట్ చేయడానికి కొరటాల శివ అండ్ టీమ్ ప్రిపేర్ అవుతున్నారు. గత కొంతకాలంగా సైఫ్ అలీ ఖాన్ యాక్సిడెంట్ అయ్యి దేవర షూటింగ్ ఆగింది. ఎన్నికలు, సైఫ్ యాక్సిడెంట్ కారణంగా దేవర ఏప్రిల్ 5 నుంచి వెనక్కి వెళ్లింది. రిలీజ్ వాయిదా పడింది కాబట్టి ఇకపై దేవర షూటింగ్ లేట్ గా కంప్లీట్ చేస్తారు అనుకుంటే కొరటాల-ఎన్టీఆర్ లు సైఫ్ లేని పార్ట్ ని కంప్లీట్ చేయడానికి సిద్ధమయ్యారు. సెకండ్ హీరోయిన్ కూడా ఈ లేటెస్ట్ షెడ్యూల్ లో జాయిన్ అయ్యే అవకాశం ఉంది. దేవర క్యారెక్టర్, సెకండ్ హీరోయిన్, ఇతర కాస్ట్ ఈ షెడ్యూల్ లో జాయిన్ అవ్వనున్నారు. నవంబర్ చివరి నాటికి లేదా డిసెంబర్ మిడ్ కి దేవర సినిమా షూటింగ్ పార్ట్ కంప్లీట్ చేయాల్సి ఉంది కానీ అనేక కారణాల వలన దేవర డిలే అవుతూనే ఉంది. ఈ డిలే కారణంగా దేవర రిలీజ్ డేట్ పోస్ట్ పోన్ అయ్యింది, వార్ 2 లేట్ అవుతుంది. దేవరలో తన పార్ట్ వరకూ కంప్లీట్ చేసైనా సరే వార్ 2 సెట్స్ లో జాయిన్ అవ్వడానికి ఎన్టీఆర్ రెడీ అవుతున్నాడు. దాదాపు మార్చ్ నెలలో ఎన్టీఆర్ వార్ 2 సెట్స్ లో జాయిన్ అయ్యే అవకాశం ఉంది. హ్రితిక్ రోషన్ కూడా వార్ 2 అనుకున్న దానికన్నా ముందే స్టార్ట్ అవుతుందని ఫైటర్ ప్రమోషన్స్ లో చెప్పాడు కాబట్టి మార్చ్ నుంచే వార్ 2 స్టార్ట్ అయ్యే ఛాన్స్ ఉంది.